ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

తమపై నమ్మకంతో ప్రజాసేవ చేసే అవకాశాన్ని అందించిన నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ప్రభుత్వం నుంచి నగర ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ కె.సురేష్ బాబు, కార్పొరేషన్ కమిషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్ లతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, అభివృద్ధి చేసిన వాటికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి వై. జంక్షన్ వరకు రూ.65 కోట్లతో చేపట్టిన రోడ్డు వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కాయపల్లె పరిధిలో ఇటీవలే రూ.50 లక్షలతో ఆధునీకరించిన హిందూ స్మశాన వాటికను ఉపముఖ్యమంత్రి, ఎంపీలు ప్రారంభించారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన శివుడి విగ్రహానికి పూజలు చేసి ప్రారంభించారు. 47వ డివిజన్ పరిధిలో రూ.15 లక్షలు వెచ్చించి నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్లను, రూ. 3 కోట్లతో నిర్మించిన తాగునీటి ఉపరితల ట్యాంక్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం రూ.70 లక్షల నిధులతో చేపట్టిన నూతన పార్కు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పాకా సురేశ్, షఫీ, ఉమేర్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్‌ను విమర్శించే స్థాయి అవినాష్‌రెడ్డికి లేదు

- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను విమర్శించే స్థాయి లేదని ఆ పార్టీ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం గాయత్రీ టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యువ గళం ఒక అపూర్వ ఘట్టమన్నారు. జమ్మలమడుగు నుంచి బద్వేల్ వరకు సాగిన యాత్రలో ప్రతి చోటా చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని పేర్కొన్నారు. రాయలసీమ మూడు జిల్లాలతో పోలిస్తే కడప జిల్లాలో ప్రజలు బ్రహ్మరథం పెట్టారని చెప్పారు. పలు కేసుల్లో కీలకంగా ఉన్న సీఎం జగన్ వారసత్వాన్ని అవినాష్‌రెడ్డి పునికి పుచ్చుకున్నారని తెలిపారు. హత్య కేసులో సమాధానం చెప్పలేని ఎంపీ ఎలా ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. పాదయాత్రలో జనం స్పందన గొప్పగా ఉందని చెప్పారు. అది చూసి వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన ప్రజలకు టిడిపి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

స్టాంపు వెండర్ల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న అమీర్‌బాష

స్టాంపు వెండర్ల నిలువు దోపిడీని అరికట్టాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ వైస్ చైర్మన్ షేక్ అమీర్ బాష డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో స్టాంపుల కృత్రిమ కొరత సృష్టించి కొనుగోలుదారులను నిలువునా దోచుకుంటున్నా రన్నారు. దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. రూ. 20 స్టాంపుకు రూ.100, రూ. 50 స్టాంప్‌కు రూ. 200, రూ. 100 స్టాంపుకు రూ. 300 తీసు కుంటున్నారన్నారు. ప్రతి జిల్లాలో అందుబాటులో ఉంటున్న స్టాంపులు కడప జిల్లాలో మాత్రం ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. నిలువునా దోపిడి చేస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహ రిస్తున్నారని వాపోయారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షులు మామిశల చంటి,యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు శివశంకర్ పాల్గొన్నారు

ప్రయివేట్ టీచర్లకు సెలవులు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులు తర్వాత ఎండలు తీవ్రత ఎక్కువ ఉందని ప్రస్తుతం మధ్యాహ్నం నుంచి విద్యార్థులకు సెలవులు ఇచ్చి ఉపాధ్యాయులకు, ప్రయివేట్ యాజమాన్యాలు ఇవ్వడం లేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు తీవ్రత విపరీతంగా ఉండడం చేత విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయివేట్ యాజమాన్యాలు విద్యార్థులకు మాత్రమే సెలవు ఇచ్చి మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయులను బలవంతంగా, తప్పకుండా రావాలని సెలవులు ఇవ్వకుండా స్కూల్‌కు ర ప్పించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరికీ సెలవులు ఇవ్వాలని తెలిపారు. కడపకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి సెలవులపై స్పందించాలని తెలిపారు.

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేయడమేగాక పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూ, టై వంటి స్టేషనరీ అమ్ముతూ విద్యార్థుల తలిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని విమర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా మామూళ్ల మత్తులో కొమ్ముకాస్తున్నారని తెలిపారు. చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కడప నగరం ఇందిరా నగర్ లోని ఇందిరమ్మ సర్కిల్‌లో మంగళ వారం కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కమలాపురం అసెంబ్లీ అధ్యక్షులు జాధవ అశోక్ రావు అధ్యక్షతన సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఆదేశాల మేరకు కమలాపురం అసెంబ్లీ వ్యాప్తంగా అన్ని మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని తెలిపారు..ఈనెల 10 నుంచి నుండి జులై 10 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలుంటాయన్నారు .సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు సభ్యత నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమలాపురం అసెంబ్లీ ఉపాధ్యక్షులు వంగనూరు గంగాధర్, అశోక్ కుమార్, అబ్దుల్, సుబ్బరాయుడు, నాగరాజు, చలపతి, శీను పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామీణ ప్రాంతాల్లో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండలం ఎంపిపి నల్లేరు పోలమ్మ పేర్కొన్నారు మంగళవారం స్థానిక వెలుగు సభా భవనంలో ఎంపిడిఒ మైథిలి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల అభివృద్ధి సమస్యల గురించి వివరించారు. సర్పంచులు విద్యుత్ సమస్య అధికంగా ఉందని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ తరపున డాక్టర్ ప్రశాంతి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే వ్యాధులు మనకు దూరంగా ఉంటాయని ఆమె తెలిపారు. ప్రతి గ్రామంలో 104 ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామచంద్రుడు మండల ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్యచారి ఇఒపిఆర్‌డి ముజఫర్ రహీం, ఆర్అండ్‌బి, హార్టికల్చర్ తరపున తప్ప అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్ని పాఠశాలల్లో 'జగనన్న విద్యా కానుక' కిట్లను పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలని, మనబడి 'నాడు-నేడు' పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జగనన్న విద్య కానుక పంపిణీ, మనబడి నాడు నేడు ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల స్టాక్ పాయింట్లలో విద్యాకానుక కిట్ల డెలివరీ స్టాక్ రిపోర్టును ఎంఇఒలు వెంటనే ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. అన్ని కంపోనెంట్ల వారీగా క్వాలిటీ వెరిఫికేషన్ చేయడంతో పాటు, వచ్చిన స్టాక్ మిస్ మ్యాచ్ ఏమైనా ఉంటే వివరాలను నమోదు చేయాలన్నారు. పంపిణీ చేసిన కిట్ వివరాలను విద్యార్థులతో బయోమెట్రిక్ అతెంటికేషన్ చేయించాలన్నారు. రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి ఇంకనూ ఏవైనా టాయిలెట్లు, టైల్స్ మొదలైన వి కొరత ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటల్ విద్యా విధానానికి నాంది పలికిన ప్రభుత్వం జిల్లాలో 1109 తరగతి గదులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ మంజూరు చేశారన్నారు. వాటి నిర్వహణపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 15న నియోజకవర్గ స్థాయిలో, 17న జిల్లా స్థాయిలో, 20న రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులకు అవార్డులను అందించే ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. 2023-24 అకడమిక్ క్యాలెండర్‌ను ఎంఇఒలు కచ్చితంగా అనుసరించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, డివిఇఒ శ్రీనివాసులు రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసుల రెడ్డి, ఎపి ఇడబ్ల్యుఐడిసి ఇఇ కరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న, మండల ఇంజినీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి హామీని అమలు చేస్తాం

పాదయాత్రలో నారా లోకేష్

కడప జిల్లాలో ముగిసిన పాదయాత్ర

ప్రజాశక్తి-గోపవరం

ఫ్లెక్సీల వద్ద సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

గతంలో రాయలసీమను అభివృద్ధి చేసింది తామేనని, మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయలసీమలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 125 రోజుకు చేరుకుంది. మంగళవారం బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలంలోని పిపి కుంట విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. బద్వేలు ఫారెస్ట్ రేంజి-1లో యువత, రేంజి-2లో మహిళలు, రేంజి-3లో రైతులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. పాదయాత్ర సందర్భంగా పలు చోట్ల లోకేష్ మాట్లాడారు. బద్వేలు క్యాంప్ సైట్ బయట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ముందు సెల్ఫీలు దిగి వైసిపికి ఛాలెంజ్ చేశారు. రాయలసీమకు ఎవరి హయాంలో మేలు జరిగిందో చర్చకు మేము సిద్ధం అంటూ సవాల్ విసిరారు. నాలుగేళ్లలో జగన్, వైసిపికి చెందిన 49 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు సీమకు చేసింది ఏమీ లేదన్నారు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఒక్క పరిశ్రమ తీసుకురాలేదని విమర్శించారు. క్యాంప్ సైట్ ముందు టిడిపి హయాంలో పూర్తి చేసిన ప్రాజెక్టులు, సీమకు వచ్చిన కంపెనీల లిస్ట్ ప్రదర్శిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. తాము చేసింది ఎంటో చూపించాం, మీరు చేసింది ఎంటో చెప్పే దమ్ము ఉందా అంటూ జగన్‌కి లోకేష్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో నాలుగేళ్ల అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా తాను చేపట్టిన యువగళం పాదయాత్ర తొలి మజిలీని మీ అందరి ఆశీస్సులతో విజయవంతంగా పూర్తి చేయగలిగానని పేర్కొన్నారు. 124 రోజుల పాటు నిర్వహించిన సుదీర్ఘ పాదయాత్రలో నాతోపాటు యువగళం బందాలను కంటికి రెక్కలా కాపాడుకుంటూ రాయలసీమ ప్రజలు మాపై చూపిన ఆదరాభిమానాలను జీవితంలో మరువలేనని పేర్కొన్నారు. అడుగడుగునా సీమ ప్రజల కష్టాలను నేరుగా చూశాక తీవ్ర మనోవేదనకు గురయ్యానని తెలిపారు. రాయలసీమ బిడ్డగా ఈ ప్రాంతంలో నెలకొన్న సాగు, తాగునీరు, నిరుద్యోగం, వలసల నివా రణకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయిం చుకున్నానని చెప్పారు. అధికా రంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయల సీమ ద్వారా మీ కన్నీళ్లు తుడి చి రుణం తీర్చు కుంటానని యువ గళం సాక్షిగా మాట ఇస్తున్నాను. ఎంతటి గడ్డు పరిస్థి తుల్లోనైనా ప్రత్యర్థులకు ఎదురొడ్డి నిలబడే పోరాట స్ఫూర్తిని మీ నుంచి పొందిన తాను లక్ష్యాన్ని చేరుకునేవరకు విశ్రమి ంచబోనని పేర్కొన్నారు.

ముగిసిన లోకేష్ యువగళం పాదయాత్ర

యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర కడప జిల్లాలో విజయవంతంగా పూర్తిచేసింది. ఉమ్మడి కడప జిల్లాలో 16 రోజులు 200 కిలోమీటర్ల. మేర కొనసాగింది. గోపవరం మండలంలోని పిపి కుంట వద్ద లోకేష్‌కి రాయలసీమ టిడిపి నాయకులు వీడ్కోలు పలికారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించిన సందర్భంగా ఆ జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో నాయకులు బీద రవిచంద్ర యాదవ్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కోమ్మి లక్ష్మయ్య నాయుడు, ఆనం వెంకట రమణారెడ్డి, తాళ్ళపాక రమేష్ రెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పనబాక కృష్ణయ్య, కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మాలేపాటి సుబ్బనాయుడు, తాళ్లపాక అనురాధ, ఆనం రంగమయూర్‌రెడ్డి ఉన్నారు.

హజ్ యాత్ర పవిత్రమైంది

కడప అర్బన్ : ముస్లిములకు హజ్ యాత్ర ఎంతో పవిత్రమైందని డిప్యూటీ సిఎం అన్నారు. మంగళవారం హోటల్ షాహి బ్యాంకెట్ హాల్‌లో కౌమి టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ హష్మతుల్లా ఆధ్వర్యంలో హజ్ యాత్ర వెళ్లే వారికి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ పవిత్రమైన హజ్ యాత్ర చేస్తున్న ప్రతి ఒక్కరూ ఎంతో అదృష్టవంతులని తెలిపారు. కౌమి టూర్స్ అండ్ ట్రావెల్స్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ షేక్.ఇషాక్ అలీ, రాయచోటి, చిన్న మస్జిద్‌కు చెందిన ఇమామ్ఒ ఖతిబ్ మౌలానా మౌల్వి షేక్.రషీద్ అహ్మద్, కౌమి ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా పాల్గొన్నారు. హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ వేసి, కిట్లను పంపిణీ చేశారు.

ఇన్‌ఛార్జి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా ఓబులేసు

ప్రజాశక్తి- ఒంటిమిట్ట (సిద్ధవటం)

సిద్ధవటం ఇన్‌ఛార్జి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా ఓబులేసు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారి ప్రసాద్ బదిలీపై కడపకు వెళ్లడంతో ఆయన స్థానంలో డిప్యూటీ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న ఓబులేసును ఇన్‌ఛార్జి అధికారిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ అటవీ సంపదను కాపాడడం అందరి బాధ్యతని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భూమి మీద ఎన్నో రకాల జం తువులు కూడా ఉన్నాయని వాటిని సంరక్షణ బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు ఈ ప్రాంతంలో మానవాళికి ఉపయోగపడేఎన్నో ఔషధ మైన మొక్కలు ఉన్నాయని వాటిని కూడా కాపాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. అడవి తల్లిని కాపాడేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

కడప అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిడియుజికెవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు నాలుగు నెలల కాలవ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజినల్ కో-ఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్ నేర్పిస్తారని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉద్యోగావకాశాలు కల్పిసామని పేర్కొన్నారు. వివరాలకు 7013665112, 9059160549లలో సంప్రదించాలని తెలిపారు.

నేడు ఉద్యోగ మేళా

కడప : జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని ఓ- బ్లాకు లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. సురేష్ కుమార్ తెలిపారు. పాపులర్ షూ మార్ట్ కంపెనీలో సేల్స్ మెన్, సేల్స్ ఉమెన్ పోస్టులకు, పెటిఎం కంపెనీలో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలకు సంబంధించి ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ లేదా డిగ్రీ చేసిన వారు అర్హులన్నారు. అర్హత ఆసక్తి గల మహిళా, పురుష అభ్యర్థులు తమ అర్హత సర్టిఫికెట్లతో 14న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఉద్యోగమేళాకు హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహారంతో సత్ఫలితాలు

చింతకొమ్మదిన్నె : చిన్నపిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం వల్ల సత్ఫలితాలు పొందుతారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి,గుర్రమ్మ పేర్కొన్నారు. మంగళవారం జన భాగీధారి కార్యక్రమంలో భాగంగా ఈనెల 12 నుంచి 15 వరకు మూడేళ్ల నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలను స్థానిక అంగనవాడి కేంద్రంలో చేర్పించాలన్నారు. కేంద్రాల్లో చిన్నపిల్లలకు అస్సె స్మెంట్ కార్డు, తెలుగు, ఆంగ్లం, మ్యాథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ మొదలైనవి అర్థమయ్యే రీతిలో బోధిస్తారని చెప్పారు. మంచి నాణ్యమైన పోషకాహారం అందించడం ద్వారా చిన్నపిల్లల్లో మానసికంగా, శారీరకంగా, ఎదుగుదల లోపించకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధవటం ఎంపిడిఒగా జవహర్ బాబు

ప్రజాశక్తి.. ఒంటిమిట్ట (సిద్ధవటం)

మండల అభివృద్ధి అధికారిగా అన్నమయ్య జిల్లా మొలకల చెరువులో ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై సిద్ధవడం మండల అభివృద్ధి అధికారిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఎంపిడిఒగా పని చేస్తున్న రాజకుమారి రాజంపేటకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం విధుల్లో చేరిన మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నేడు స్థాయి సంఘ సమావేశాలు

కడప అర్బన్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈనెల 14న స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్‌పి సిఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు అన్ని స్థాయి సంఘాల సమావేశాలు ప్రారం భమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సిఎం వీడియో కాన్ఫ రెన్స్ ఉన్నందున అన్ని సమావేశాలను ఒకేసారి ప్రారంభిస్తున్నామని తెలి పారు. ఉపాధ్యక్షులు, జడ్‌పిటిసిలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు

కడప : జిల్లాలోని 65 గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమయ్యాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ వద్ద స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు రూపొందించిన 'ప్రజల ముంగిటకు రిజిస్ట్రేషన్ సేవలు' పోస్టర్లు, బ్రోచర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇకమీదట గ్రామ స్థాయిలోనే సచివాలయాల ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ సేవలను పొందవచ్చన్నారు. ముఖ్యంగా దస్తావేజుల రిజిస్ట్రేషన్ (ఇంటి స్థలం, వ్యవసాయ భూములు, వీలునామాలు, దత్తత తదితరాలు) ప్రక్రియలు స్థానికంగానే చేయించుకునే అవకాశంతో పాటు ఇసి డాక్యుమెంట్ నకలు, భూముల మార్కెట్ విలువ వివరాలు పొందవచ్చన్నారు. ప్రత్యేక వివాహాల రిజిస్ట్రేషన్ వంటి సేవలు కూడా లభిస్తాయన్నారు.

వైఎస్ఆర్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ఒంటిమిట్ట (సిద్ధవటం) : పాడి రైతులందరూ వైఎస్ఆర్ పశు బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వెంకటరమణయ్య కోరారు. సిద్ధవటంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో మంగళవారం సిద్ధవటం అట్లూరు వైద్యాధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌బీమా యోజన పథకం కింద ఒక్కొక్క పశువుకు రూ. 384 రైతులు చెల్లిస్తే మిగిలిన డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రమాదవశాత్తు పశువు మరణిస్తే రూ.30 వేల వరకు బీమా వస్తుందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాలో గ్రీన్ ఫీల్డ్‌ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేపట్టడం ఆపాలని, పైగా వారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని ఎపి రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి తెలిపారు. మంగళవారం మైదుకూరు తహశీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులతో బద్వేల్ ఆర్‌డిఒ వెంకట రమణ, తహశీల్దార్ అనురాధ సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే కోసం పులివెందుల, ఎర్రగుంట్ల, కమలాపురం, చాపాడు, మైదుకూరు, బి.మఠం ప్రాంతాలలో భూములు సేకరిస్తున్నారన్నారు. ఇవి చాలా విలువైన భూములని, ఎకరా రూ. కోటికి పైగా ధరలు ఉన్నాయన్నారు. ఏడాదిలో 2 ,3 పంటలు పండే భూములని, అటువంటి వాటికి ఎకరానికి రూ.10 నుంచి రూ.15 లక్షల మాత్రమే ఇస్తామనడం దారుణమన్నారు. నోటీసులు ఇవ్వకుండా గ్రామ సభలు పెట్టకుండా రైతులు వ్యతిరేకించినా భూములలో బలవంతంగా సర్వే చేస్తూ, నంబర్ రాళ్లు పాతుతున్నారని ఆయన తెలిపారు. 2023 మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తిగా భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ భూమి కేటాయించాలన్నారు. రోడ్డుతో నష్టపోతున్న ఇళ్లకు 2023 రేట్ల ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, గ్రామకంఠంలో ఉన్న ఇంటికి స్థలానికి సెంటుకు రూ. 3 లక్షలు చెల్లించాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపోతున్న భూములకు ఇళ్లకు నష్టపరిహారం మూడు రెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మైదుకూరు రైతు సేవ సమితి అధ్యక్షులు ఎ.వి.రమణ నిరసనకు సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రైతులు, రోడ్డు నిర్వాసితులు పాల్గొన్నారు.

చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - కడప

దశాబ్దాల నాటి చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం హక్కుదారులకు స్వేచ్ఛయుత సంపూర్ణ భూ హక్కును కల్పించడం అభినందనీయమని. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కడప ఆర్‌డిఒ కార్యాలయంలో చుక్కల భూములకు సంబంధించిన పరిష్కార కార్యక్రమంలో కడప నియోజకవర్గ పరిధిలోని చిన్నచౌకు, పాలంపల్లె, గూడూరు, చెమ్ము మియాపేట ప్రాంతాలకు చెందిన 45 మంది రైతులకు చెందిన 28.12 ఎకరాలపై వారికి సర్వే హక్కులు కల్పిస్తూ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చుక్కల భూములకు సంబంధించి నిబంధనలను సవరిస్తూ తీసుకువచ్చిన జీవో 152 ప్రకారం వైఎస్ఆర్ జిల్లాలో 17,553 సర్వే నెంబర్లలో చుక్కల భూములుగా గుర్తింపబడిన 31,399 ఎకరాల విస్తీర్ణంలో 15, 355 మంది రైతులకు 926.43 ఎకరాల భూమిపై సర్వ హక్కులు అందాయన్నారు. ప్రభుత్వంలో ఈ చుక్కల భూముల సమస్య హక్కుదారులైన రైతులకు ఎన్నో ఇబ్బందులను తెచ్చిందని చెప్పారు. కడప రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 2,283 సర్వే నంబర్లలో గుర్తించిన 5,489 ఎకరాల చుక్కల భూములకు సంబంధించిన 2,878 మంది రైతులకు 166.20 ఎకరాలపై సర్వా హక్కులు కల్పిస్తామని ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో చిక్కులు తొలగించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన సలహాదారులు పి.శివప్రసాద్ రెడ్డి, కడప ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, తహశీల్దార్ శివరామిరెడ్డి హాజరయ్యారు.

అవినీతిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప

చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ లైన్ మెన్ శ్రీనివాసులు, అతని సహాయకుడు కళ్యాణ్ అవినీతిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఏ. సత్తార్, తెలుగుదేశం పార్టీ సికెదిన్నె మండలం నాయకులు అడవి వెంకటసుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, తప్పెట ఓబులేసు, ఆజాద్ నగర్ ప్రజలు మంగళవారం ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ ఎస్. రమణ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించిన సమస్యలుంటే లైన్ మెన్, అతని సహాయకుడు డబ్బు కోసం ప్రజల్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కొత్త మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి వద్ద రూ. 10 వేలు డిమాండ్ చేశారని చెప్పారు. అడవి వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి కొత్త మీటర్ల కోసం దరఖాస్తు చేసుకుంటూ రూ. 25 వేలు డిమాండ్ చేసి తీసుకున్నారని ఆరోపించారు. ఇలా ప్రతి విషయంలో అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. ఎస్ఇ స్పందిస్తూ ఈ విషయమై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న చిత్తా బాల్‌రెడ్డి

కలసపాడు : జిల్లాలో మారుమూల ప్రాంతమైన కలసపాడు మండలంలోని సుమారు 42 గ్రామాలలో ఉన్న పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాంతిసేవ సమాజ వ్యవస్థాపకులు చిత్తా బాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బ్రియాన్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడితే ఆస్పత్రిలో సేవలు పొందవచ్చన్నారు. డాక్టర్ సత్య గౌడ్ నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. టైఫాయిడ్ , మలేరియా, కలరా లాంటి విష జ్వరాలతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్త ప్రకాష్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఎస్. సుదర్శన్, సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరెస్పా ండెంట్, చిత్త రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి షరీఫ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



అధ్యాపకులను అభినందిస్తున్న రిమ్స్ సిబ్బంది

కడప : ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వై. సావిత్రి, జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ పి రవి, శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ రక్త దాన వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. సావిత్రి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి. రవి శేఖర్ కె. శివరాం, కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ రక్తదాన ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అత్యవసర సమయాల్లో అనేకసార్లు రక్తదానం చేశారని ఈ సందర్భంగా రిమ్స్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్, రిమ్స్ రక్తనిధి విభాగం సిబ్బంది కొనియాడారు. రక్తదానం చేసిన వారిని రిమ్స్ సిబ్బంది సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

నృత్య, సంగీత కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో కూచిపూడి నృత్యం, కర్నాటక సంగీతం, కీబోర్డ్ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైవీయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులకు సంబంధించిన వివరాలకు www.yogivemanauniversity.ac.in, 9492345419లలో సంప్రదించాలన్నారు. పదేళ్ళు నిండిన వారు ఎవరైనా ఈ కోర్సులలో చేరడానికి అర్హులు అని తెలిపారు. తరగతులు కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ప్రతిరోజూ సాయంత్రం 5:00 గంటల నుంచి 7:00 గంటల వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

దెబ్బతిన్న పంటలను గుర్తించాలి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో ఆదివారం కురిసిన అకాల వర్షం, వడగాలులకు దెబ్బతిన్న పంటలను గుర్తించి, ఆ రైతు కుటుంబాలను ఆదుకోవాలని రైతు రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ ప్రభుత్వాన్ని కోరారు. రైతు సేవా సమితి సభ్యులతో మంగళవారం దెబ్బతిన్న బొప్పాయి, అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారితో మాట్లాడుతూ ఎకరాకు దాదాపు రూ.లక్ష పెట్టుబడి అయిందని, పంట చేతికొచ్చి అమ్ముకునే సమయంలో పంట నేలమట్టమైందని వాపోయారు. అనంతరం మైదుకూరు తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న బద్వేల్ ఆర్డిఒ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. రైతు సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహదేవుడు, సమితి సభ్యులు, ఆవుల నాగేష్, అక్కిదారి రమేష్, కత్తి నాగిరెడ్డి, రాజా, మాధవరెడ్డి, మహిళా రైతు కోటయ్య గారి సిద్ధమ్మ పాల్గొన్నారు.

ఎంపిడిఒగా భాగ్యలక్ష్మి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్.భాగ్యలక్ష్మి మంగళవారం బాధ్యతల స్వీకరించారు. ఆమె నంద్యాల జిల్లా రుద్రవరం మండలం పంచాయతీ రాజ్ ఇఒగా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. ముందున్న ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి ముద్దనూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని గండిక్షేత్రంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి పులివెందులకు చెందిన భవానీ శివశంకర్ సప్లయర్స్ అధినేత మణికంటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం రూ.1,01,116 విరాళం ఇచ్చినట్లు ఎసి అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ నిత్యాన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన తన తమ్ముడితో మరో లక్ష రూపాయలు ఇప్పించనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సర్ ఛార్జీలతో ప్రజలకు ఇబ్బందులు

- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యుత్ సర్ ఛార్జీల పేరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బయటి రాష్ట్రాల కంటే అధిక ధరలకు విద్యుత్ మీటర్లు కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. షిర్డీసాయి కంపెనీకి విద్యుత్ మీటర్లు కాంట్రాక్టు ఇచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి లేదన్నారు. పోలవరం నిర్మాణం నిలిచి పోయిందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేవన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమీర్, మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, వద్ది బాలుడు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : కరెంటు తీగలు పట్టుకొంటే షాక్ కొట్టడం సహజం.. అయితే వైసిపి పాలనలో కరెంటు బిల్లు పట్టుకొంటే షాక్ కొట్టే పరిస్థితి నెలకొందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కరెంటు బిల్లులు పెంచేదిలేదని గతంలో జగన్ రెడ్డి ఊరూరా దండోరా వేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బాదుడే బాదుడు, పెంచుడే పెంచుడు పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం వేశారని మండిపడ్డారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, రామకృష్ణ, శివ, నాగార్జున, సుబ్రమణ్యం, ధ్రువకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమతెరలు తప్పక వాడాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మండలంలోని మోరగుడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం స్కూల్ పిల్లలకు మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మలేరియా యూనిట్ అధికారి సుబ్బరాజ తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోరగుడి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తస్మియా తహసిన్ మాట్లాడుతూ దోమతెరలు తప్పక వాడాలని సూచించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రాజేశ్వరి, ఓబులేసు శ్రీరాములు, దీవెనమ్మ, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రెండు లారీలు ఢీ : ఒకరు మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరు గ్రామం వద్దనున్న కంపోస్ట్ యార్డ్ వద్ద మంగళవారం తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఖాజీపేట మండలం నుండి నార్పలకు చెరుకు పంటను రవాణా చేస్తున్న మినీ లారీ, ముద్దనూరు వైపు నుండి వస్తున్న పాల ట్యాంకర్ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ప్రమాదంలో వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఖాజీపేట మండలం చెముళ్లపల్లెకు చెందిన మద్దూరు వెంకట శివారెడ్డి (31) లారీలో ఇరుక్కుపోయాడు. బీటు కానిస్టేబుల్ మైజు ఆంజనేయులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని స్థానికంగా ఉన్న క్రేన్ సాయంతో ఇరుక్కున్న లారీలను వెనక్కి లాగి గాయపడిన వారిని బయటకు తీసి, 108లో ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ మద్దూరు వెంకటశివారెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వరదరాజన్, శరత్ అను ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని తండ్రి రమణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీలో ఇరుక్కున్న వ్యక్తిని బయటకు తీస్తున్న స్థానికులు

గ్యాస్ సిలిండర్లు పట్టివేత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న ఒక ఎలక్ట్రికల్ షాప్‌లో రమణారెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఉంచిన 19 శకి కంపెనీకి చెందిన సిలిండర్లను పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ డిటి గోవిందరావు మోరే తెలిపారు. సమాచారం మేరకు దాడి చేశామన్నారు. 14 డొమెస్టిక్ సిలిండర్లు, 5 కమ్మర్ సిల్ సిలిండర్లను సీజ్ చేశామన్నారు. అక్రమంగా నిల్వ ఉంచి అమ్మితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎర్రచందనం స్మగ్లింగ్‌లో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మండలంలోని నరవ కాటిపల్లికి 6 కిలోమీటర్ల దూరంలో బోయపల్లి దగ్గర ఎల్లా పుల్లల బావి కొండ దగ్గర ఎర్రచందనం స్మగ్లింగ్ సమాచారం రావడంతో ఎస్ఐ మధుసూదన్‌రావు, సిబ్బంది, అటవి సిబ్బంది దాడి చేశారు. ఈ సందర్భంగా స్మగ్లర్లు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. నలుగురు పారిపోగా మీనుగ సుబ్రహ్మణ్యం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఒంటిమిట్ట సిఐ పురుషోత్తం రాజు విలేకరులకు తెలిపారు. 34కిలోల విలువైన ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. పారిపోయిన మిగతా నలుగురిని కూడా పట్టుకుంటామని సిఐ తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని పల్లవోలు గ్రామానికి చెందిన బాల వెంకటమ్మ (75) అనారోగ్య సమస్యలతో చిన్న రేకుల రూంలో ఫ్యాన్ కడ్డికి ఉరేసుకుని మృతి చెందింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు సాంబ శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ఎట్టకేలకు ప్రసవాలు

రెండేళ్ల తర్వాత అందుబాటులోకి గైనకాలజిస్ట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు సర్కార్ దావాఖానాలో ఎట్టకేలకు ప్రసవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది మే నెలలో జమ్మలమడుగు పరిసర ప్రాంత గర్భిణులు ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు అయినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ రఫిక్ పాషా తెలిపారు. రెండేళ్ల నుండి పేద, మధ్యతరగతి గర్భిణులు ప్రసవాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేది. అక్కడ గర్భిణితోపాటు కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడేవారు. మరి కొందరు ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చు చేసుకునేవారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి శాసనసభలో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. అందుకు ప్రభుత్వం స్పందించి ఇద్దరు గైనకాలజిస్ట్‌లను నియమించారు. డాక్టర్. జ్యోతి, డాక్టర్ భాగ్యమ్మ విధుల్లో చేరినప్పటి నుండి ప్రసవాలు చేస్తున్నట్లు డాక్టర్ రఫిక్ పాషా తెలిపారు. ప్రభుత్వం గైనకాలజిస్టులను నియమించడం పట్ల పేద, మధ్యతరగతి మహిళలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యుల కొరత లేదు

జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రిలో అన్ని విభాగాల డాక్టర్లు అందుబాటులో ఉన్నారు. ముఖ్యంగా ఇద్దరు గైనకాలజిస్టులు గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యసేవలు అందిస్తున్నారు. మే నెలలో 10 మంది గర్భిణులకు సిజరిన్ చేశాం. సివిల్ సర్జన్ సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నాం.

- డాక్టర్ రఫిక్‌పాషా, ఆస్పత్రి సూపరింటెండెంట్

క్రమశిక్షణకు మారుపేరు నలంద ఇ-టెక్నో స్కూల్

పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ - ఐఐటి ఫౌండేషన్ - సేవా సంస్థలకు చేయూత

ప్రిన్సిపల్ వెంకటస్వామిరెడ్డి

నలంద పాఠశాల

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా అందరి మన్ననలు పొందుతున్న విద్యాసంస్థ నలంద ఇ-టెక్నో స్కూల్. ఈ స్కూల్‌ను 1997లో పులివెందుల పట్టణంలో బూచుపల్లి సోదరులు సోమేశ్వర్‌రెడ్డి (కరస్పాండెంట్), వెంకటస్వామిరెడ్డి (ప్రిన్సిపల్), రామ్మోహన్‌రెడ్డి (పాఠశాల సలహా దారులు) నెలకొల్పారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్య బోధన అందిస్తున్నారు. కాలానుగుణంగా విద్యా బోధనలో పలు మార్పులు చేస్తూ, ఐఐటి ఫౌండేషన్‌ను సమర్థ వంతంగా నిర్వహిస్తూ పట్టణంలో ప్రసిద్ధి చెందిన విద్యాసంస్థ నలంద. ప్రిన్సిపల్ వెంకటస్వామి రెడ్డి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ నగిరిగుట్ట వీధిలో 1997లో నలంద ఇ-టెక్నో స్కూల్‌ను ప్రారంభిం చామన్నారు. నేటికి 26 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుందన్నారు. 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షఫలితాల్లో తమ విద్యాసంస్థ ప్రభంజనం సృష్టించిందన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధిం చామన్నారు. అలాగే స్కూల్ స్థాపించినప్పటి నుంచి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ సాధిస్తూ అందరి మన్నలను పొందు తున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా అధునాతన బోధనా పద్ధతులు అవలం భిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమిం చామన్నారు. ఉత్తమ విద్యా బోధన చేయడం మా పాఠశాల ప్రత్యేకత అన్నారు. ప్రతి తరగతి గది మార్పు చేసి విద్యాబోధన చేయిస్తు న్నామన్నారు. నర్సరీ కోసం ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందిం చామన్నారు. స్కూల్ స్థాయి నుంచి ఐఐటి ఫౌండేషన్ శిక్షణని స్తున్నామన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఐఐటి ఫౌండేషన్‌లో ప్రతి వారం పరీక్ష నిర్వ హించి, ర్యాంకింగ్ చేస్తు న్నామన్నారు. అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని తెలిపారు. ప్రతినెలా విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తమ సంస్థ ద్వారా 80 మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా ఎన్నో అవార్డులు సాధించామన్నారు. పాఠశాల చుట్టూ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే సేవా సంస్థలకు కూడా చేయూతనిస్తున్నామన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థకు ఒక ఫ్రీజర్‌ను వితరణ చేశామన్నారు. గతంలో సునామి, వరదలు సంభవించినప్పుడు సహాయసహకారాలు అందించామన్నారు. విద్యా ర్థులకు మంచి బోధన అందించే దిశగా తాము ఎప్పటికీ ముందడుగులు వేస్తుం టామన్నారు.

అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ 'టికెఆర్ జీవనజ్యోతి'

- నైతిక విలువలతో బోధన : ఫౌండర్ గురుదేవ్ రామిరెడ్డి

పచ్చదనాన్ని పంచుతున్న టికెఆర్ జీవనజ్యోతి హైస్కూల్ భవనం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గంలోనే అత్యుత్తమ ఫలితాలను విద్యార్థులకు అందిస్తూ విద్యాసంస్థల్లో జమ్మలమడుగుకు కేరాఫ్ అడ్రస్‌గా టికెఆర్ జీవన జ్యోతి స్కూల్ ఉందని ఆ విద్యాసంస్థల ఫౌండర్ గురుదేవ్ రామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ టికెఆర్ హైస్కూల్‌ను జీవనజ్యోతి విద్యాసంస్థల్లో విలీనం చేశాక.. ఆ పాఠశాల విలువలను ఏ మాత్రం తగ్గించకుండా చక్కటి విద్యతోపాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంతో తమ పాఠశాల ప్రగతిపథంలో పయనిస్తోందన్నారు. నేటి తరం పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం కష్టపడకుండా ఇష్టపడి చదివేలా పాఠశాల వాతావరణం తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, మానసిక ప్రశాంతత కలిగి ఉండేలా టికెఆర్ జీవన్‌జ్యోతి హైస్కూల్ ఉందన్నారు. ఆయా సబ్జెక్టుల్లో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో క్వాలిటీ విద్యను అందిస్తున్నామన్నారు. మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషియాలజీ సబ్జెక్టులతోపాటు లాంగ్వేజిలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుం టున్నామన్నారు. అబాకస్, ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్‌కు బేసిక్ ఎడ్యుకేషన్‌ను నాలుగవ తరగతి నుంచి పిల్లలకు బోధిస్తున్నామన్నారు. 20ఏళ్ల అనుభవం గల సీనియర్ ఫ్యాకల్టీతో చదువు చెప్పించడమే కాక, పిల్లలకు క్రీడల్లో కూడా ఆసక్తికనబరిచేలా ప్రోత్సాహకాలు ఇస్తున్నామన్నారు. 2022-23 విద్యాసంవత్సరంలో 589మార్కులతో డివి సుధీర్‌రెడ్డి పట్టణంలో సెకండ్ ర్యాంక్ సాధించి సత్తా చాటారన్నారు. అనంతరం కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి.చిన్న గురు శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం పాఠశాల స్థాయి నుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తూ ప్రతి ఆదివారం ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించడం తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి టికెఆర్ జీవనజ్యోతి పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారు కోరారు.

గురుదేవ్ రామిరెడ్డి

గడువులోపు పనులన్నీ పూర్తి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నిర్ణీత గడువులోపు మోడల్ టౌన్‌లో జరిగే పనులన్నీ పూర్తి చేయాలని ప్లానింగ్ సెక్రెటరీ విజయ్‌కుమార్, కలెక్టర్ విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం అన్ని శాఖల అధికారులతో ఆర్అండ్‌బి అతిథి గృహంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరుగుతున్న అన్ని పనులను ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జులై 8న సీఎం పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన ప్రారంభించే పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశులు, పురపాలక ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

పులివెందుల టౌన్ : ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రాంతీయ ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ శుభశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.

16న వానపాము ఎరువు తయారీపై శిక్షణ

ప్రజాశక్తి - ఖాజీపేట

కడప నగరంలోని ఊటుకూరు కెవికెలో శుక్రవారం వానపాము ఎరువు తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎఒ నాగర్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆసక్తిగల రైతులు 80968 88039 నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఫీజును బట్టి విద్యాబోధన : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ తెలిపారు. ఎన్‌జిఒ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సంతలో కూరగాయల ధరల మాదిరిగా ఫీజు కట్టించుకొని, దానికి తగ్గట్టు బోధిస్తున్నారన్నారు. తక్కువ ఫీజు చెల్లించేవారిని, ఎక్కువ ఫీజు కట్టేవారిని సెక్షన్‌ల వారీగా విభజిస్తూ బోధిస్తున్నారన్నారు. స్కూల్ బస్సుల్లో తరగతులు వారీగా ఫీజులను పెంచుకుంటున్నారని తెలిపారు. ఇలా కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ప్లే స్కూల్, ఐఐటి, స్పోకెన్ ఇంగ్లిష్ అంటూ తల్లిదండ్రులతో నమ్మబలిగిస్తూ అధికంగా ఫీజులు రాబడుతూ విద్యను వ్యాపారంగా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నటువంటి పేద విద్యార్థులకు బడుగు బలహీన వర్గాలకు 25శాతం ఫీజును తగ్గించుకోవాలని చెబుతున్నా, ఎక్కడే గాని అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజా, మస్తాన్, సుదర్శన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అధికారంలోకొస్తే పాడాను కొనసాగిస్తాం : టిడిపి

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధికారంలోకి వస్తే పులివెందులలో పాడాను కొనసాగిస్తామని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. ఆ మేరకు బద్వేలు నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కలిశారు. పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రారెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రామమునిరెడ్డి, టిడిపి నేత జయచంద్రారెడ్డి రైతులకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పులివెందులలో పాడాను కొనసాగించడంపాటు రైతులకు సంబంధించిన మరిన్ని పథకాలు మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ఇందుకు స్పందించిన లోకేష్ కుప్పం, పులివెందులను రెండు కళ్లులాగా చూసుకొంటామని హామీ ఇచ్చారు. ఇటీవల వైసిపి నుండి టిడిపిలో చేరిన మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, అలిరెడ్డిపల్లె బాలకృష్ణారెడ్డిని లోకేష్‌తో పరిచయం చేయించారు. లోకేష్ వారిని అభినందించి టిడిపి గెలుపు కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

ప్రజాశక్తి - చాపాడు

రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఆర్‌బికెలో అందుబాటులో ఉన్నాయని ఎంపిపి టి.లక్షుమయ్య తెలిపారు. చాపాడు ఆర్‌బికెలో మంగళవారం రైతులకు జీలగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో సులభంగా అందుతున్నాయన్నారు. గతంలో విత్తనాల కోసం క్యూ కట్టాల్సి వచ్చేదన్నారు. మండలానికి 850 క్వింటాళ్ల జీలగలు, జనుములు మంజూరు అయ్యాయని తెలిపారు. 50శాతం సబ్సిడీతో రైతులకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎఒ మ్యాగీ, సీతారామాపురం సర్పంచు భర్త వెంకటేశ్వర్‌రెడ్డి, విఎఎ గోపిరామ్, రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 వార్డుల్లో మంగళవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికెళ్లి సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మునిసిపల్ కమిషనర్ రంగస్వామి, సచివాలయ సిబ్బంది, నాయకులు రాయుడు, సుబ్బరాయుడు, చంద్రఓబుళరెడ్డి, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి- ఖాజీపేట

మండల పరిధిలోని బి.తిప్పాయపల్లె గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మం గళవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైంది. తిప్పాయపల్లె పశువైద్యాధికారి డాక్టర్ మునెయ్య 55 పశువులు, 125 జీవాలకు వైద్యం అందించారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. ప్రకాష్ మాట్లాడుతూ రైతులు వాతావరణ, పశుపోషణ సమాచారం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800ను సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చున్నారు. ఆంజనేయ కొట్టాలు పశు వైద్యాధికారి బాబు రామచంద్ర, మణి, అలీ, శివానంద, అమీర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

Before The Honourable Deputy Registrar
Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 181 of 2018

M/s. Shri Kalyanram Chits. Pvt., Ltd., Jaisrimanarayana Building, Venkatarama Puram, Near Vijayamahal Gate, Nellore City, SPSR Nellore Dist. Represented by its Branch Manager / Foreman, **M.Prasad,** Being authorized person ... Disputant.

Versus

1. **Arlagadda Nagendra Kumar** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Pillikandla Ravi Kumar,** S/o **Pillikandla Raja Mohan,** Occ: S.G. Teacher, M.P.P. School, Chitimiti chintala village, Jammalamadugu Mandal, Y.S.R. Kadapa District.
Opp-4. **Pathakuri Jayaraju,** S/o **P. Sundaram,** Occ: S.G.Teacher, Amruthavaripalli Village, Obulavaripalli Mandal, Y.S.R. Kadapa Dist. Residing at D.No. 1/44, Sunnapurallapalli Village, Jammalamadugu Mandal, Y.S.R. Kadapa District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే16-06-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జలదంకి సురేష్ బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL GUDGE: KADAPA
I.A.NO: 558 OF 2021 IN
O.S.NO: 1173 OF 2021

Chappidi Venkata Subba Reddy, Son of Chappidi Subba Reddy, Hindu, aged about 56 years, residing at Door No: 9/ 120-A, Kapu Street, Mannuru Village, Rajampeta Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff

Vs

1) P.M.Anasuya Devi, Wife of Gorla Prabhakar Reddy, Daughter of late P.M.Gangi Reddy & late Pilla Manchala Narayanamma, Hindu, aged about 48 years, Residing at Door No.7/22, Jaya Nagar Colony, Kadapa City.
2) P.M.Narmada, Wife of Dr.Sarath Reddy, Daughter of Late P.M.Gangi Reddy & Late Pilla Manchala Narayanamma, Hindu, aged about 40 years, Residing at Door No.25-23, Reddyvaripalli Village, T.Sundupalli(Mandal), Kadapa District.
...Respondents/Defendants No.5&6

NOTICE TO RESPONDENTS/ DEFENDANTS UNDER ORDER 38 RULE 5 C.P.CRAD WITH SECTION 151 OF C.P.C

Where as the Petitioner/Plaintiff here in filed the I.A.No.558 of 2021 In O.S.No.1173 of 2021 against you being Respondents/Defendants No: 5 & 6 to attach the sid petition schedule mentioned before Judgement and the said I.A.No.558 of 2021 In O.S.No.1173 of 2021 stand posted on 19-06-2023 for your appearance therefore you being the Respondents/Defendants No.5&6 here by instructed to appear before the Hon'ble Court on 19-06-2023 at 10-30 A.M Sharp personally or through an Advocate, failing which the matter will be decide as Exparte.

//By Order of the Hon'ble Court//
S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
Advocates for Petioners/Plaintiffs

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA
Insolvency Petition No. 34 of 2020.

Between:
Maram Venkata Reddy Son of late Gangi Reddy, aged about 64 . years, Hindu, Business, residing in D.No.45/179, Balaji Nagar, Kadapa City.
...Petitioner/Debtor

And

31. O. Muralidhar Reddy Son of O. Ramachandra Reddy, aged about 40 years, Hindu, business, resident of Plat No.208, D.No. 44/29-32 , Sreenivasa Apartment, Vinayaka Nagar Colony, Kadapa City.
32. A.Reddenna Son of A. Chenna Reddy, aged about 65 years, Hindu, business, resident of 4th Floor, Keerthi Enclave, S.V.Degree College Road, Kadapa City.
33.A.Chandrakala Wife of A.Ramaiah, aged about 62 years, Hindu, house-wife, resident of D.No. 45-153-5, Balaji Nagar, Kadapa City.
36. C. Sreenivasulu Son of C. Eswaraiah, aged about 30 years, Hindu, business, resident of D.No. 56-2-8 , Akkayapalli, Kadapa City.
47. M. Bhargava Reddy Son of Subramanyam Reddy, aged about 60 years, Hindu, business, resident of D.No. Konamanapalli Village & Post, Pullampet Mandal, Kadapa District.
49. K.Rajasekhar Reddy Son of K.Narayana Reddy, aged about 40 years, Hindu, business, Resident of Plat No.204, Venkatadri Apartment, Opp.P.F.Office, Yerramukkapalli, Kadapa City.

...Respondents No.31,32,33,36 ,47,49

NOTICE TO RESPONDENTS NOs. 31, 32, 33, 36, 47, 49

Please take notice that the petitioner has filed the above I.P. is filed against you for losses in the businesses, the respondents are trying to detain the petitioner, for repayment of the amounts borrowed from them and the case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 30.06.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

//By Order of the Court//
M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate, Kadapa.
Cell: 9440673990.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: PRODDATUR
I.A.No. /2023
O.S.No. 70/2022

1. K.C. Mary Grace Helen W/o Jaya Raju, aged about 70 years, Retd Employee, Resident of D.No. 2/347-2, Om Shanthi Nagar, Kadapa City, Y.S.R District.
2. K.C. Michael Jonson S/o Late K.C. David nelson, aged about 27 years, Christian, Student, Resident of D.NO. 2/347-2, Om Shanthi Nagar, Kadapa City, Y.S.R District.
3. K.C. Daniel Christopher S/o Late K.C Devadanam, aged about 65 years, Christian, Retd Emploo yee, Resident of D.No. 2/22, C.S.I Compound, R.S. Road, Kadapa City, Y.S.R. District.
4. K.C. Samson Vijay Kumar, S/o Late K.C. Devadanam aged · about 56 years, Kadapa City, Y.S.R District.

...Petitioners/Plaintiffs

Vs

1. Basireddy Rajeswara Reddy, S/o B. Veera Reddy, aged about 63 years, Hindu, Cultivation, Residing at D. No. 20/663-3, Rajeswari Colony, Proddatur Town and Manda, Kadapa District.
2. Mopuru Abhilash Reddy S/o M. Dasthagiri Reddy, aged about 41 years, Hindu, Cultivation, Residing at D.No. 24/678, Vasanthapeta Veedhi, Proddatur Town and Mandal, Kadapa District.
3. Shaik Nayab Fayaz Ahammad S/o S. Nayab Khader Valli, aged about 39 years, Muslim, Business, Residing at D.No. 21/317, Joukupalem Street, Proddatur Town and Mandal, Kadapa District.
4. Chinthala Chandra Sekhar, S/o James, aged about 45 years, Christian, Residing at D.No.6/94, B. Kothapalli Village, Proddatur Town and Mandal, Kadapa District.
5. Mediga Pushpavathi W/o Late M. Chinna Yesanna, aged bout 65 years, Christian, Residing at D.No.6/109, Kothapalli Village, Proddatur Town and Mandal, Kadapa District.
6. Mediga Suresh Kumar S/o Late M. Chinna Yesanna, aged about 27 years, Christian, Residing at D.No. 6/109, Kothapalli Village, Proddatur Town and Mandal, Kadapa District.
7. Mediga Ravi Kumar S/o Late M. Chinna Yesanna. Aged About 70 years, Christian, Residing at D.No. 6/109, Kothapalli Village, Proddatur Town and Mandal, Kadapa District.
8. Kothapalli Prameelamma, W/o Late K.Rajanna, aged about 70 years, Christian, Residing of D.No.510 SC-Colony, Rajupalem Village and Mandal, YSR Kadapa District.
9. Chinthala Yesobu, S/o Late C.Yesurathnam, aged about 51 years, Christian, Residing at D.No.4/232, Thippireddypalli Village, Chapadu Mandal, Kadapa District.

...Respondents/Defendants

8వ ప్రతివాదికి నోటీసు

పై దావాలోని వాదులు దావా ఆస్తిపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు పర్మినెంట్ ఇంజెక్షన్ కోరుచూ మీ పై దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు పై కోర్టులో 27.06. 2023వ తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా వున్నది. కనుక పై తేదీన ఉదయం 10.30గం॥ నిమిషాలకు నీవు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మాణించబడును.

//కోర్టు ఉత్తర్వు మేరకు//
ఐ.జయరాజు, B.A., B.L.,
ఐ.రూబేన్, M.A., L.L.B.,
అడ్వకేట్స్, కడప.
సెల్:**9440246263, 6303522310.**